# రోకరా

మహమ్మద్ కయాల్

●

నిజంగా ఆలోచిస్తే, స్కూల్లో నాల్గోక్లాసులో ప్రవేశించింది మొదలు, స్కూలుఫైనలులోకి వచ్చేటప్పటికి, రామేశం పెంకితనం, రాలుగాయితనం, మొండిధైర్యం, సంవత్సరంసంవత్సరానికి ఎక్కువౌతూనేవుంది కాని తగ్గలేదు.

అఖుక్కు వాడు జోలికెడితే ఏం కంకరరాయి రువ్వుతాడో అన్నభయం. సర్వహక్కులు హెచ్. యమ్.కూడా వాడ్కి దఖలుపరచి 'నీయిష్టంవచ్చినట్టుండు. నీపెద్దల కోనమస్కారం' అనేసి పూరుకున్నాడు. దాంతో ఇక పన్నగాళ్ళకేమి, మేష్టర్లను ఏడిపించడాన్కి ఏమిటి; అన్నిటికి తోడిగడుగ్గాయలకి నాయకుడే అయిపోయేడు.

చులాగ్గా రామేశాన్నిగురించి చెప్పాలంటే 'వాడ్ని ఎరగనివాడు అసలు ఆవూళ్లో లేనేలేడని చెప్పాలి. అంతే! ఆతల్లో బయలుదేరే ఆలోచనల్తో పిల్లిమీదఎలుక, ఎలుకమీదపిల్లి నెక్కించి, ఏరోజు కారోజు కాఫీడబ్బులు గిట్టించుకొనేవాడు.

ఆరోజున స్కూలుకొస్తూంటే, అందులో స్కౌటుమేష్టారు ఫుల్ డ్రెస్ వేసుకురమ్మనడంచేత, జేబులో కట్టవలసినజీతం ఇదుంపావులాతోనూ, గేటుగుమ్మందాటుతుంటే తోటినారాయణ 'ఓరే, అయ్యరుగాడు చిల్లరుంటే 'చిల్లరివ్వటంలేదురా' అని అన్నాడు.

'ఏంకే?'అని మామూలుగానే అన్నాడు.

'కాదురా మానాన్న ఆరురూపాయిలిచ్చేడు. చిల్లరకోసం రెండుఅణాలన్నర టిఫిను కూడా తిన్నాను. గాడిదకొడుకున్నిమ్మంటే ఓఎర్రకాగితం మీద ఇక ఇవ్వవలసిందిఅని 0-13-6 వేసి సంతకం పెట్టి ఇచ్చేడుచూడరా' 'మరిఎల్లాజీతంకట్టడం...'అని కొస్త ఏడుస్తున్నట్టుగానే అనేసేడు.

'పోనీలే నేనిస్తానులే' అనిరామేశం అన్నాడు కాని తల్లో అనేకఆలోచనలు పరిగెత్తేయి.

అంతే!

మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంకోనలుగురు సమానజట్టులోనివార్ని తీసికెళ్లేడు. అయ్యరు హోటల్కు అందర్కి తలోరూపాయి తనజీతంలోది ఇచ్చేసి... 'ఒరే ఒక్కొక్కళ్లు 0-2-0 టిఫిన్ తినండి... రూపాయినోటు ఇవ్వండిరాఅనే హుకుం జారీ చేసాడు.

'చిల్లరిస్తాడురా'అని ఒకడంటే 'ఏడిసావులే వోయి వెధవ్వ చెప్పినట్టుగాచేద్దూ'అని గదిమేడు.

సరేనంటూ అయ్యరుహోటల్లోకి దూరేరు.

ఒకరితర్వాతఒకళ్ళు రూపాయనోట్లు ఇచ్చేరు.

'చిల్లరులేదు, చీటీఇస్తాను' అని అయ్యరు అన్నాడు రామేశంవచ్చేడు... మూతి తుడుచుకుంటూ కొస్తా పోలీసుడ్రెస్‌మాదిరిగా వున్నాడేమో బిల్లుపడేస్తూ రూపాయనోటు గిరవాటేశాడు.

'చిల్లరలేదు—' అన్నాడు అయ్యరు.

'ఏం. ఏమిటి—' అన్నాడు రామేశం

'చిల్లరలేదు... చీటీ ఇస్తాను.—

'అయితే రెండుఅణాలు ఇచ్చేయి'

'లేవు... వున్నంతఇయ్య'

'అసల్లేదు.

ఏమిటీ... అసల్లేదూ... ఒరే... 279... వెతకరా సొరుగు'అని కొస్త చుట్టుప్రక్కలవున్న వాళ్ళకు వినపడేట్టు అన్నాడు.

ఆ ఝుమాయింపుకు అయ్యారు వణికేడు... కొస్తజాస్తీగానే భయపడ్డాడుకూడాను.

'ఎవరండీమీరు... వెతకమండానికి' ఆంధ్ర దేశంలో పదేళ్ళనుంచీ పాతుకుపోయిన ధైర్యం కొస్తా కోలుకుంది.

'ఎవరా...ఎరగవు' అంటూనే లోపల పెట్టిన స్కాటుబిల్లుతీసి చూపించేడు.

పూర్ణంగా అయ్యారు C. I. D అనేనమ్మేసేడు.

తప్పదింక ఓవందో, ఏబైవోజుల్మానా అని బేజారైపోయాడు 'కాదు' కాదండి... ఇస్తాను లెండి అంటూనే నలుగురికినాలుగు పద్దాలుగుఅణాలు ఇచ్చేడు.

కాని రామేశంవదలిపెట్టలేదు... 'సరే... నీపేరెవరు... అంటూనే నోటుబుక్కు తీసేటప్పటికి... అయ్యారు కాళ్లుచేతులు చల్లబడాయి.

'అదికాదుసార్...' అంటూనే లోపల్కి తీసికెళ్లి రామేశంచేతిలో ఓ పదిరూపాయలనోటు పెట్టేడు. 'సరే ఇంకెప్పుడూ చెయ్యకండి' అనేసి హోటలుదాటేడు ప్రక్కహోటల్లో పీకలదాకా తిని కడుపుబ్బానవ్వారు నల్గురు యోధులున్ను.

'మామంచిదోకరా తినిపించేవురారామేశం' అన్నారు స్నేహితులు.

మళ్లీ రామేశం కన్పించినప్పుడల్లా అయ్యారు సలాంచేస్తూనే వుంటాను.


## మదనకామేశ్వర లేహ్యము




బలవర్ధకమయినది. మేహమునిక్కాక నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, మొదలగు వాటిని హరించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, భోగశక్తినికలిగించుటలో అప్రతిహతమయినది.

2 డబ్బీలు చాలును.

20 తులముల డబ్బీ రు. 1-12-0

## రోజాపుష్ప లేహ్యము

మధురమయినది, మలబద్ధకమును ఖండించుటలో అమోఘమైనది. అజీర్ణము, గర్భవాయువు మూలవ్యాధి మొదలగు వాటిని హరించి కొలవిరేచనమును చక్కగా కలిగించును.

15 తు॥ డబ్బీ రు. 0-14-0 వి. పి. చార్జి ప్రత్యేకము.

అన్ని ఔషధముల క్యాటలాగు ఉచితం.

పి. సి. ఎ. అండు కంపెనీ,

ఆయుర్వేదసమాజం- పెరిదేపి, నెల్లూరుజిల్లా.



## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పప్పరమెంట్లు, మందులు మొదలగునవి సులభముగాతయారుచేయుపరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

## కుట్టుపని స్వబోధిని.

కోట్లు, ప్రొజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులతో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీగ్రంథముచూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యముగా చేతిలో వుండవలసిన పుస్తకము. ధర అ. 10.

మహారాజ పుస్తకశాల,

12. అరుణాచలమొదలివీధి, 18, బీటు, మద్రాసు.